# పగటి వేషగాళ్లకు కొత్తగూడెంలో

# చోటు లేదు

- ప్రజలకు ఏం అభివృద్ధి చేసారని వారి ముందుకు వస్తున్నారు..
- గాలిలో వచ్చిన ఎమ్మెల్యేను కాదు ప్రజల నుంచి వచ్చిన వాడిని
- డబ్బు సంచులతో ప్రజలను కొని ఎన్నికల్లో గెలవాలని కుట్రలు
- ఉమ్మడి జిల్లాలో ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యేపైనేనా మీ ప్రతాపం
- ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటా
- ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.6కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

## నేను ఓడినా గెలిచినా ప్రజలతోనే వున్నా..



**శామ్, సెప్టెంబర్12(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధి నిరోదకులకు, పగటి వేషగాళ్లకు, కపట నాటకాల రాయుళ్ళకు కొత్తగూడెంలో చోటు లేదని, ప్రజలకు ఏం అభివృద్ధి చేసారని వారి ముందుకు వస్తున్నారని, తాను ఒడినా గెలిచినా ప్రజలతోనే వున్నానని, గాలిలో వచ్చిన ఎమ్మెల్యేను కాదు ప్రజల నుంచి వచ్చిన వాడినని, డబ్బు సంచులతో ప్రజలను కొని ఎన్నికల్లో గెలవాలని కుట్రలు చేస్తున్నారని, ఉమ్మడి జిల్లాలో ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యేపైనేనా మీ ప్రతాపం చూపిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రూ.6 కోట్ల నిధులతో కొత్తగూడెం మున్సిపాలిటీలోని 2, 3, 4, 12, 28 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు భూమి పూజ, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఏం అభివృద్ధి చేసారని, ఎన్నడు ప్రజలకు సేవ చేసారని, ఎందుకు ముందుకు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తాను 40 సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో వుండి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో వుండి, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నానని తెలిపారు. ఒడినా గెలిచినా ప్రజలతోనే వున్నానని, ఎన్నో అవకాశాలు వచ్చినా కొత్తగూడెం నియోజకవర్గాన్ని విడువలేదన్నారు. "చావో రేవో" కొత్తగూడెం ప్రజలతోనే వున్నానని, గాలిలో వచ్చిన ఎమ్మెల్యేను కాదు, వార్డు స్థాయి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలతో ఎన్నికబడినవాడిన్నారు. కొత్తగూడెంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా నేను చేసిన అభివృద్ధి కనపడుతుందని, కాని కొంతమంది కొత్తగూడెంలో ఎటువంటి అభివృద్ధి చేయక, డబ్బు సంచులతో "గంప గుత్తగా" అటు ప్రజాప్రతినిధులను ఇటు ప్రజలను కొని ఎన్నికల్లో గెలవాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని, అటువంటి వారి ఆటలకు అడ్డుకట్టవేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్యాకేజి మోసగాళ్ళు దిగుతున్నారని, ప్రజలు తస్మాత్ జాగ్రత్త అని హితవు పలికారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అండదండలతో వారిని ఎదుర్కొంటానని, తాను స్థానిక వాడిని, లోకల్ వాడిని. ఈ జిల్లాకు సంబందించిన వాడినని, ఉభయ ఖమ్మం జిల్లాలో వున్న ఏకైక బిసి నాయకుడినైన నాపైనా మీ కుట్ర చేస్తున్నారని, ఒక బీసీ పైనేనా మీ ప్రతాపం, మీ ఆరాటం. బీసీలను బ్రతకనివ్వరా అని అగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లలో వున్నా ఏకైనా బీసీ ఎమ్మెల్యేనని, డబ్బులతో వోడించి జనంలో వున్న 60% బీసీలకు అన్యాయం చేస్తారా అని తెలిపారు. జిల్లాలో వున్న బీసీలంతా ఏకమయ్యే రోజులు రాబోవుతున్నాయని గ్రహించాలని, బీసీల సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా నాకు మరల బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చారని, అన్ని సర్వేలు నాకే అనుకూలంగా ఉన్నాయని, మరల ప్రజలు నన్ను గెలిచిస్తారని భావిస్తున్నానని తెలిపారు. తాను గెలిచిన దగ్గర నుండి రోజుకు 14గంటలు ప్రజలకు అందుబాటులో వుండి పని చేశానని, గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే కాకుండా ఇవ్వని వాగ్దానాలను ఎన్నో నేరవేర్చానని, గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా వుండి కొత్తగూడెం నియోజకవర్గాన్ని 20 వేల కోట్లతో అభివృద్ధి చేశానని, మరల 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 3 వేల కోట్ల రూపాయలతో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిపదంలో ఉరకలు పెట్టిస్తున్నానని తెలిపారు. కరోనా టైములో ఈ నాయకుల అడ్రస్ ఎక్కడ వున్నారని, తాను కరోనా టైములో కొత్తగూడెం నియోజకవర్గంలోని 60 వేల కుటుంబాలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేశానని తెలిపారు. త్వరలో కొత్తగూడెంలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు 1000 మందికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తా, స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఒక్కోరికి 1 లక్ష రూపాయల చొప్పున 3 లక్షలు ఇస్తామని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తుది శ్వాస వరకు ప్రజా సేవ లోనే ఉంటానని, ఎ ే న ం ఎమ్మెల్యేగా లేనప్పుడు కొత్తగూడెం, రామవరం ప్రజలు బొగ్గు బాయిలోని నీరు త్రాగేవారు. నేను 1989లో ఎమ్మెల్యే అయినప్పుడు ఎక్కడో వున్నా కిన్నెరసాని ప్రాజెక్టు నుండి కిన్నెరసాని జలాలను కొత్తగూడెం, రామవరం ప్రజలకు అందించానని, రైల్వే అండర్ బ్రిడ్జి, ముర్రేడు బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి కట్టించానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, పరమేష్ యాదవ్, కూరపాటి విజయ లక్ష్మి, వడాద్రి సుజాత, పల్లపు లక్ష్మన్, అంబుల వేణు, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎం.ఎ రజాక్ మసూద్, రావి రాంబాబు, యుసూబ్, సుందర్ రాజ్, కొండ స్వామి, కె.కె శ్రీను, పోస్ట్ ఆఫీసు వాసు, మధుసూదన్ రావు, కూరపాటి సుధాకర్, పిల్లి కుమార్, నాగేందర్, బి.శ్రీను, హైమత్, మున్నా, ఈశ్వర్, సాంబరెడ్డి, మజీద్, కొయ్యడ శ్రీను, రాజేందర్, గౌస్, పురుషోత్తం, తాండ్ర శ్రీను, కొట్టి వెంకటేశ్వర్లు, ఇక్బాల్, జానీ, నిషార్, సందీప్, మేరుగు అనసూర్య, జోసెఫ్, నాగబాబు, విజయ్, కూరపాటి రవీందర్, ప్రవీణ్, లచ్చిరాం, ఆకుల సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## "గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2023" టీ-షర్ట్ విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్12(కెరటం ప్రతినిధి)**

ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన రన్ "క్వాంబియంట్ డెవలపర్స్ - గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2023" అక్టోబర్ 8న గచ్చిబౌలి స్టేడియంలో నగరంలో జరగనుంది. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన సంక్షిప్త ఆవిష్కరణ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం దీనికి సంబంధించిన టీ-షర్ట్‌ను విడుదల చేశారు. లాంచ్ అయిన వెంటనే మిస్టర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, ఇది ఒక వైవిధ్యంతో నడుస్తుందని అన్నారు. ఇది గొప్ప పరుగు. సైబరాబాద్ పోలీసులు గత సంవత్సరం దానితో అనుబంధం పొందారు, ఈ సంవత్సరం కూడా మేము అలాంటి ఈవెంట్‌తో అనుబంధం పొందడం ఆనందంగా ఉంది. ఇది స్పోర్ట్స్ ఈవెంట్ కాదు. మరియు ఇది గ్లోబల్ ఈవెంట్ అని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను. 130 దేశాల నుంచి రన్నర్లు పాల్గొనే అవకాశం ఉంది. ఈ ఈవెంట్ తో సహకరించడం సైబరాబాద్ పోలీసులు బాబిస్తున్నారు దానితో సహవాసం చేయడం మాకు గర్వకారణం. సైబరాబాద్ పోలీసులు నిర్వాహకులకు అని విషయాల్లో సహకరిస్తారు అన్నారు. 'బీ లైట్' అనే థీమ్‌తో 6వ ఎడిషన్ రన్‌లో 130కి పైగా దేశాల నుండి లక్ష మందికి పైగా ప్రజలు పాల్గొంటారని సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు గ్రేస్ (గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్) క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి వెల్లడించారు. రన్ మూడు వేర్వేరు విభాగాలలో నిర్వహించబడుతుంది. 5కె, 10కె, 21.1కె (హాఫ్ మారథాన్). గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న ఈ కార్యక్రమంలో 25 వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంది. ఇది హైబ్రిడ్ పద్ధతిలో అనగా భౌతికంగా వర్చువల్ పద్ధతిలో నిర్వహించబడుతుంది. భారతదేశంలో రెండు వేర్వేరు ఫార్మాట్లలో జరిగే ఏకైక రన్ బహుశా ఇదే. ఎడ్యుకేషన్, ఎర్లీ డిటెక్షన్, ట్రీట్‌మెంట్, రీహాబిలిటేషన్ మరియు అత్యాధునిక పరిశోధనల ద్వారా క్యాన్సర్ భారాన్ని తగ్గించడానికి స్థాపించబడిన హైదరాబాద్‌కు చెందిన లాభాపేక్షలేని సంస్థ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ రన్ నిర్వహించబడుతుంది. పాల్గొనే ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన దూరాన్ని పరిగెత్తడమే కాకుండా, తమ రిజిస్ట్రేషన్ ఫీజులో కొంత భాగాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అవగాహన కోసం విరాళంగా ఇవ్వడం ద్వారా మంచి విషయానికి కూడా సహాయం చేస్తారు" అని డాక్టర్ చినబాబు చెప్పారు.